
# పరువ సమీపాన

'జగన్'



రేడియోగ్రామ్‌లోనించి వస్తున్న బిస్మిల్లాఖాన్ షహనాయి సంగీతం ఆహ్లాదకరమైన ఆ చల్లటి సాయంకాలానికి మెరుగులు దిద్దుతోంది.

ఆ హాల్లో నించి చుట్టూ ఉన్న పచ్చటి చెట్లు తప్ప మరేమీ కనిపించక, తోటలో కూర్చున్నట్టే ఉంది.

పది నిమిషాలు నిశ్శబ్దంగా గడిచిపోయాక, రవి ఒక్కసారి నిట్టూర్చాడు.

రంగా మూసుకున్న కళ్ళు విప్పి, తల కదపకుండానే, "స్కాచ్" అన్నాడు.

"వద్దు" అన్నాడు రవి.

"బీర్?"

"వద్దు."

"ఏం?"

"వద్దు — అంతే!"

"పోనీ ... కాఫీ?"

"వద్దు. ఏమీ వద్దు."

నిద్రిస్తున్నట్టు సోఫాలో జారబడి ఆలోచిస్తున్న రంగా ఒక్కసారి లేచి కూర్చుని, "ఏమీ వద్దు. వద్దు! ఈ ఇరవై నిమిషాల్లోనూ మూడోసారి నిట్టూర్చావు. టిఫిన్ వద్దన్నావు. ఏమీ తాగనంటావు — దానాలో మూతి పెట్టని గుర్రం లాగ. ఏమిటి సంగతి?" అన్నాడు.

"ఏమీ లేదు" అన్నాడు.

"చూడు, రవీ! నా కాపాటి తలకాయ లేకపోతే ఇలాగ ఉండను. నీ నిట్టూర్పులు ఉస్సు మని వచ్చినప్పుడల్లా గది వేడెక్కిపోతోంది. నీ ముఖం రిలీఫ్ మేపులాగ ఉంది. చెప్పు, మీ నాన్న మళ్ళీ తిట్టాడా?"

"లేదు."

"మరి? ఓ! మళ్ళీ ప్రేమలో పడ్డావా? ఏ అదృష్టవంతురాలు? కానీ... ఇది నీ ఎన్నో ప్రేమ కథో మరిచిపోయాను. అయితేనేంలే? ! అమ్మాయి పేరేమిటి?"

"నీ కంతా హాస్యమేనురా!" అన్నాడు రవి బాధగా.

"బ్రదర్! జీవితం హాస్యం కాక ఏమిటి? నువ్వు చూడు! శ్రీమంతుడివి. చదువుకున్నావు. అమెరికాలో వెలిగించి డిగ్రీ తెచ్చుకున్నావు. దుక్కలా ఉన్నావు. సొంత కంపెనీలో రాజాలాంటి ఉద్యోగం. నీ ముఖం అద్దంలో చూసుకో. తిండికి వాచి, రోగం నయం కాక, నిద్ర పట్టని అభాగ్యుడిలాగ ఉన్నావు. ఇది హాస్యంగా ఉండి నవ్వమంటావా, లేక నన్నూ నీ లాగ ఏడవమంటావా?"

రవి బాధగా నవ్వాడు.

"చూడు! అదే హాస్యం. నీ ఏడుపులాటి నవ్వు. అంటే ఇది ప్రేమే నన్న మాట. పేరు?"

"లలిత."

"పూర్తి పేరు చెప్పరా, బ్రదర్! జయలలిత, విజయలలిత, శ్రీలలిత ..."

"నాకు తెలియదు."

"పోనీలే! ముద్దుగా 'లల్లీ' అని పిలవవచ్చును! అదే శారద గానీ, చారుమతి అయితేగాని గొడవగా ఉండేది. అమెరికా హనీమూన్‌కి వెడితే అందరూ ఆవిడని 'లోలిత' అంటూంటే నీకు ఆనందంగా ఉంటుంది."

"ఒరేయ్! వాగకురా."

"క్లాసిక్! పూర్వం మన కావ్యాలలోనూ, ప్రబంధాలలోనూ నాయిక లిలాగే చంద్రకాంతి వేడినీ, కోయిల పాటలో కర్కశత్వాన్నీ ప్రేమాగ్నిలో భరించలేక పోయేవారట! తిథులూ, మాసాలూ బట్టి ఈ అగ్ని వెలిగించుకునే వారు కాబోలు. పోనీ, నేను మాటాడనులే. నువ్వే చెప్పు. ఎవ రా అమ్మాయి?"

"తెలియదు."

"టిపికల్! మరి ఈ అజ్ఞాత సుందరి ఎలాగ తటస్థపడింది?"

"సినిమాలో."

"గాడ్! పూర్వం ప్రేమికుల్లాగ కలలో కాదులే. అదొక సంతోషం."

"అది కాదురా. ఒక రాత్రి నేను వస్తూంటే ఒక సినిమా హాలు ఇవతల నిలబడి కనిపించింది."

"అంతే! లవ్ చేసేశావు. ఈజీ. ఫస్ట్ సైట్ ఈజీ — ఏ సినిమా?"

"రాక్స్."

"భగవాన్! చూసి, ప్రేమించి, నీ కారు నలాగే పోనిచ్చావు. ఏం?"

"లేదురా. నీకు బుర్ర లేదు. ఆగి..."

"చెప్పు."

రవి చెప్పాడు. ఆమెని కొంచెం దూరం నించే చూశా డతను. కారు కొంచెం అవతల ఆపి, ఆమె దగ్గరగా వెళ్లి, "ఎక్స్క్యూజ్ మీ" అన్నాడు.

ఆమె ఎటో చూస్తూంది.

"ఎక్స్క్యూజ్ మీ" అన్నాడు తను మళ్ళా.

ఈ సారి అతని వైపు తల తిప్పి, "ఎస్?" అంది, ప్రార్థనతో వచ్చిన వాళ్లతో పెద్ద ఆఫీసరు లాగ.

"లిఫ్టు కావాలా?" అన్నాడు రవి ధైర్యం తెచ్చుకుని. ఆమె ఎంత అందంగా ఉందో, అంత ఆరోగ్యంగా ఉంది. అతని గుండె నిమిషానికి నూట ఏభై సార్లు కొట్టుకుంటూంది.

"వద్దు."

ఆ పైన ఏమనాలో రవికి తెలియలేదు. అతను ఆమె కళ్ల నించి కళ్ళు తిప్పుకుని రెండడుగులు వేశాడో లేదో ఒక పెద్ద కారు — ఇంపాలా — వచ్చి అతని పక్కనే నిలబడింది. "లలితా! ఆలస్యం అయింది, సారీ!" అంటూ మరొక ఆవిడ ఆ అమ్మాయిని కారులో తీసుకెళ్లిపోయింది.

రవి ఆ కారు దీపాలు కనిపించకుండా పోయేదాకా చూసి, తన కారు ఎక్కి వచ్చేశాడు.

అంతా చెప్పి, రవి మళ్ళీ నిట్టూర్చాడు.

"ఆ కారు నంబరెంత?" అన్నాడు రంగా.

"చూడలేదు."

"ఒరేయ్! ఎలాగ బాగుపడతావు నువ్వు? ఆ నంబరు తెలిస్తే ఒక క్లూ దొరికి ఉండేదా?"

"ఆ క్షణంలో బుద్ధి పనిచెయ్యలేదు, రంగా!"

"అంతేలే! అదీ సహజమే. ఇంతకీ ఆ అమ్మాయి పేరు తెలుసుకున్నావు. కారు రంగు తెలుసా?"

రవి ముఖం వికసించింది.

"ఆఁ! పేల్ గ్రీన్."

రంగా సంతృప్తిగా నవ్వి, "నే ననుకున్నంత అన్యాయంగా లేవు నువ్వు! గుడ్!" అన్నాడు.

"ఆమె కట్టుకున్న శారీ రంగుకూడా అదే" అన్నాడు రవి.

రంగా లేచి వెళ్లి గ్లాసులో స్కాచ్, సోడా పోసుకుని తెచ్చుకున్నాడు.

"ఈ నగరంలో నీ లలిత ఎక్కడ ఉందో నీకు తెలియదు. ఆమెకి పెళ్ళయిందో, పిల్లలు ఉన్నారో నీకు తెలియదు. ఈ ఊరో, పై ఊరో తెలియదు. వెళ్లి ఆమెని ప్రేమించి కూర్చున్నావు. ఏం చేద్దాం?"

రవి మళ్ళీ నిట్టూర్చబోయాడు.

"ఆగు! బాబూ! ఏమైనా తిను. దానా మానేస్తే నీ సహజ సౌందర్యంతోబాటు ఇంకా ఘోరంగా ఉంటావు. నీ స్వప్న రాణి కనిపించినా, నీ ముఖం చూసి ఒక్కసారి 'కెవ్వు'మని అరిచి పారిపోతుంది."

రవి నీరసంగా నవ్వాడు.

"రవీ! నా మాట విని మీ నాన్న తెచ్చిన సంబంధాల్లో ఏదో ఒకటి చేసుకోరాదూ? ప్రేమ జబ్బుకి పెళ్లి కన్న మంచి మందు లేదని అంటారు."

"నీకు తెలియదురా, రంగా ..."

"నాకు తెలుసు, రవీ! బాగా తెలుసు. నేను రేపు బొంబే వెడుతున్నాను. నాలుగు రోజు లుంటాను. బుధవారం రా."

రవి లేచి, నిద్రలో లాగ నడుస్తూ బయటికి వెళ్లాడు.

రంగా టెలిఫోన్‌లో మాట్లాడడం మొదలు పెట్టాడు.

బుధవారం రాత్రి ఎనిమిది గంటలకి రవి రాలేదు. రంగా టెలిఫోన్ చేశాడు.

"రాలేదేం? నీకోసం చూస్తున్నాను" అన్నాడు రంగా.

"ఓ! మరిచేపోయేను!"

"ఏం చేస్తున్నావు?"

"పడుకున్నాను — చదువుతూ."

"ఈ టైమ్‌లోనా?"

"ఒంట్లో బాగాలేదు."

"ఏమిటి సంగతి? ఈ సారి ఎవరు?"

"జోక్ చెయ్యకు, రంగా! లలితని నేను మరిచిపోలేను" అన్నాడు రవి నీరసంగా.

"పోనీ, ఒకసారి రాకూడదూ?"

"ఎందుకూ?"

"కబుర్లు చెప్పుకుందాం."

"మనస్సు బాగుండలేదు."

"పోనీ, తాగుదాం."

"తాగాలని లేదు."

"పోనీ, రా. మంచి వార్త చెబుతాను."

"ఏమిటది?"

"లలిత గురించి."

రవి ఒక్కసారి బలం తెచ్చుకుని, "చెప్పు" అన్నాడు.

"ఇక్కడికి రా."

రవి వెంటనే బయలుదేరాడు. అయిదు మైళ్లు ఎంతో దూరం లాగ ఉన్నాయి.

సోఫాలో కూలబడి, "చెప్పు. ఏం తెలిసింది?" అన్నాడు రవి.

"గాభరాపడకు. లలితది ఈ ఊరే. ఆమెకి పెళ్లి కాలేదు. వాళ్ల నాన్నగారు రిటైర్డ్ బ్రిగేడియర్. లలిత జపాన్‌లో సంవత్సరాల తరబడి ఉండి, ఈ మధ్యనే వచ్చింది."

రవి ముఖం కాంతితో నిండిపోయింది.

రంగా స్కాచ్ ఆఫర్ చేశాడు, సెలెబ్రేషనుకని.

"వద్దురా. లలితని పెళ్ళాడేదాకా నేను డ్రింక్ ముట్టను."

రంగా నవ్వి, "మంచిదే. నీ హితుణ్ణి కనక, నిన్ను ఇబ్బంది పెట్టను. కాని ..." అన్నాడు.

"ఏమిటి?"

"ఆమెని గురించి కొంచెం తెలుసుకోవడం కన్నా మనమేం చెయ్యలేదుకదా! నువ్వన్నుడే పెళ్లిదాకా వెళ్లిపోయావు— ఎలాగ సాధిస్తావు?"

రవి మళ్లీ నీరసించిపోయాడు. చివరికి, "ఆమె అడ్రస్ తెలుసా?" అన్నాడు.

"ఆఁ! వాళ్ళు అడయార్‌లో ఉంటున్నారు. ఎక్కడో అడ్రస్ రాశాను. ఇస్తాను" అన్నాడు రంగా.

"నీ కిదంతా ఎలాగ తెలిసింది?"

"బుర్ర ఉపయోగించాను. ఈ ఊళ్లో ఎన్ని ఇంపాలాలు, లైట్ గ్రీన్ —"

"పేల్—"

"ఆల్‌రైట్. పేల్ గ్రీన్ ఉంటాయి? డ్రైవరుకి జీతం ఎంత? వాడి గొంతుక విడడానికి పది రూపాయల నోటు బెస్టు మెడిసిన్."

"ఆ ఇంపాలా — "

"అది బ్రిగేడియర్ గారి తమ్ముడిది. ఆ రాత్రి కార్లో ఉన్నది ఆయన తమ్ముడి భార్య. ఆయనకి భార్య పోయింది, చాలా కాలమైంది. ఇంపాలా ఇంతకు ముందునించీ లేదు."

"గుడ్. థాంక్స్, బ్రదర్! ఇప్పుడింక. . ."

రంగా సిగరెట్ వెలిగించి, "ఇలాటి విషయాల్లో నాఅనుభవమేమిటంటే..." అన్నాడు.

"నీ అనుభవాలు వచ్చే వారం చెప్పుకుందాం, రంగా. ఈ లలిత నాకు భార్యగా కావాలి. దానికి ఉపాయం కావాలి. నీసలహా చెప్పు."

రంగా నిమిషం కళ్ళు మూసుకుని ఆలోచించి, "చూడూ! సామ, దాన, భేద, దండోపాయాలని గురించి విన్నావూ?" అన్నాడు.

"ఓ! అవి పాతకాలపు పద్ధతులు."

"అక్కడే పొరపాటు పడుతున్నావు, రవీ! ఇంకో వెయ్యి సంవత్సరాల తరవాత అయినా, ఇవి నిత్య నూతన ఉపాయాలు."

"అయితే?"

"ఈ వ్యవహారమూ అంతే!"

"అయితే, ఏముంది? సినిమా దగ్గర ఆమె సామానికి లొంగలేదు. దానమూ అయింది."

"అదేమిటి?"

"లిఫ్టు ఇస్తానన్నాగా?"

"అదో పెద్ద దానమా? ఒరేయ్! ఈ చచ్చు లెవెల్‌లో నీ ఆలోచనలు సాగితే మీ నాన్న తెచ్చిన సంబంధం వచ్చే నెల పదిహేడో తారీఖున కుదిరిపోతుంది!"

రవి బాధగా ముఖం పెట్టి, "నీ సలహా ఏమిటిరా?" అన్నాడు.

మరికొంతసేపు ఆలోచన సాగించి, మరో రెండు అంగుళాల స్కాచ్ సహాయం తీసుకుని, "రవీ! ఈ వ్యవహారంలో సామ దానాది ఉపాయాలు తీరికగా ఉపయోగించి ఫలితాలని బట్టి ముందేదో చేద్దామంటే లాభం లేదు. నాకు తెలిసినదాన్ని బట్టి లలితకి చురుకు బాగా ఎక్కువ. అందుచేత ఒకసారి బెడిసి కొడితే మళ్ళా మనకి హోప్ ఉండదు."

"అవును."

"అందుచేత మనం ఇవన్నీ ఒక పాకేజ్ డీల్‌గా వచ్చే పద్ధతి కనిపెట్టాలి."

"ఏమిటది?"

రంగా ఒక మహత్తరమైన ఉపదేశం చేయబోయే వాడిలాగ కనిపించాడు రవికి. అతనిలో విశ్వాసం ఎప్పటికన్నా బలపడింది.

"జాగ్రత్తగా విను, రవీ! శత్రువు బలం చూసి దెబ్బకొట్టాలి."

"రంగా! లలిత నా శత్రువు కాదు. ఆమెని దెబ్బ కొట్టడం అనే మాట కూడా వినను" అన్నాడు రవి తొందరగా.

"అది కాదురా! ప్రణయ వ్యవహారాల్లో పెళ్లి అయేదాకా ఇద్దరూ శత్రువులు" అని నవ్వచెప్ప చూశాడు రంగా.

"అలా అనుకోవడానికి కూడా వీల్లేదు. లలిత నాకు ఈ ప్రపంచంలో అన్నిటి కన్నా ప్రియమైనది."

"పోనీలే. అసలు ప్లాన్ వింటావా, లేదా?"

"లలితని ఏమీ అనకపోతేనే."

"సరే, విను. ఇది సామాన్య పరిస్థితులు కావు. అందుచేత మనం అసామాన్య మార్గాలు అనుసరించాలి."

"అవును."

"దానికి ఒక్కటే ఉపాయం. లలితని నువ్వు ప్రమాదం నించి రక్షించాలి."

"కాని — ఆమె ఏం ప్రమాదంలో ఉంది?" అని రవి ఆత్రంగా అడిగాడు.

"అదీ ప్లాన్ వేశాను. లలితకి బాగా చీకటి పడేదాకా బీచ్‌లో తిరగడం అలవాటుంది."

"నీ కెలా తెలుసు?" అని అడిగాడు. రవి, అనుమానంగా చూస్తూ.

"ఎంక్వైరీ."

"అంతేనా?"

రంగా నవ్వి, "అంతే. మరి బోధపడిందా?" అన్నాడు.

"ఏమిటి?"

"ప్లాను."

"నాకేం బోధపడలేదు. లలిత మీద ఈగ వాలడానికి వీల్లేదు."

"వాలదులేరా. నువ్వుంటావుగా?"

"ఎక్కడ?"

"ఆ ప్రమాదం జరిగే దగ్గరే."

"ఏం ప్రమాదం? లలిత — "

" — మీద ఈగ వాలదు. సరే కాని, ఆ ఈగల్ని ఆమె మీద వాలకుండా తోలడమే నీ పని."

కొంచెంసేపు ఆలోచించి, "చూడు, రంగా! నీ మెదడులో ఎక్కడో ఒక ప్లాను ఉందన్నావు. నన్ను ఈగలు తోల మంటావు. లలితమీద వాలనంటావు. రెండు రౌండ్సుకే నీ మెదడుకి రక్త ప్రసారం ఎక్కువై పోయిందా?" అని అడిగాడు రవి.

"లేదురా, బ్రదర్! నీ మెదడంతా లలిత నిండిపోయి బూజు పట్టింది."

"పోనీ, క్లియర్‌గా చెప్పు."

"సింపుల్. క్లాసికల్."

"చెప్పు."

"సిం — అదే. ఒక సాయంత్రం లలిత బీచ్ నించి వస్తూంటే ఇద్దరామెని అడ్డగించారనుకో."

"ఎందుకు?"

"ఎందుకేనా కావచ్చును. ఆమె బాగ్ కోసం, ఆమె చేతి గాజులకోసం, మెడలోని చెయిన్‌కోసం."

"అలాగ ఒరగడానికి వీల్లేదు. లలిత మీద — "

"ఈగ వాలదురా, బాబూ."

"ఎవడూ చెయ్యి వెయ్యడానికి వీల్లేదు."

"వెయ్యడ్రా! ముందే చెబుదాము."

"ఎవరికి? ఏమని?"

"ఆమెని ఎటాక్ చేసేవాళ్లకి. ఆమె మీద చెయ్యి వెయ్యద్దని."

"ఎలాగ? వాళ్లెవరో..."

ఉస్సుమని నిట్టూర్చాడు రంగా.

మరో డ్రింక్ తీసుకుని, అంతా విడమరిచి చెప్పాడు. అంతా విని, "ఇదంతా నా కేదో అయోమయంగా ఉందిరా!" అన్నాడు నీరసంగా.

"అయుం మయుం ఏమీ లేదు, రవీ! అలాటి భయానక పరిస్థితులు — ఫియర్‌ఫుల్ సర్కమ్‌స్టన్సెస్ — లో నువ్వు ఆమెని రక్షిస్తే ఆమె నీది. తన్, మన్, ధన్ అన్నీ నీవి."

"ష్యూర్?"

"పక్కా."

"కానీ అయితే, ఏర్పాట్లు నువ్వు చేస్తావా?"

"లేకపోతే? అన్నీ నా కొదిలేయి.

# 'కళాసాగర్'లో 'ఊర్వశి' శారదకు అభినందన సత్కారం



'ఊర్వశి' అవార్డ్ గ్రహీత శ్రీమతి శారదను పుష్పమాలాలంకృతులను చేసినప్పటి ఫొటో. పక్కన ఉన్నవారు 'కళాసాగర్ కార్యదర్శి శ్రీ ఎమ్. ఎ. సుభాన్

నవభారత సాంస్కృతిక కళామండపాన్ని తమ నటనా వైదగ్ధ్యంతో మణిమకుటాయమానంగా అలంకరించినవా రెందరో ఉన్నారు. ఆ కళార్చనకు భారతి ఆశీస్సులు అందుకొనే అదృష్టం కలగడం పూర్వజన్మ సుకృతమే! అయినా, స్వయంకృషీ అవసరమే కదా!

అలా స్వయం ప్రతిభతో 'ఊర్వశి'ని అందుకున్న 'శారద'కు మరో మారు 'ఊర్వశి' బిరుదు లభించడం తెలుగువారందరికీ గర్వకారణం.

అందుకే తెలుగు ఆడబడుచు శ్రీమతి శారదని 'ఊర్వశి' తిరిగి వరించి అరించినందుకు దేశమే నివాళు లెత్తింది; నీరాజనాలు పట్టింది.

ఇటీవల మద్రాసు 'కళాసాగర్' ఆధ్వర్యంలో ధర్మప్రకాశ్‌లో శ్రీమతి శారదకు అభినందన సభ, ఆమె గౌరవార్థం సంగీత కచేరీ ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ప్రఖ్యాత సినీ దర్శకులు శ్రీ పి. పుల్లయ్య అధ్యక్షత వహించారు.

'ఊర్వశి' శారద గుణగణాలను, నటనా వైదుష్యాన్ని ప్రశంసిస్తూ సినీనటుడు శ్రీ శోభన్‌బాబు, దర్శకుడు శ్రీ సి. ఎస్. రావు, సభాధ్యక్షులు శ్రీ పుల్లయ్య మాట్లాడారు.

నటుడు, నిర్మాత శ్రీ చలం ప్రసంగిస్తూ అవార్డు చిత్ర నిర్మాణ ప్రయత్నాలకు శారద, తను సహకరించగలమని వాగ్దానం చేశారు.

తనకు జరిపిన సత్కారానికి 'కళాసాగర్' వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తను అవార్డు పొందడానికి దోహదకారులైన ప్రజల, ప్రేక్షకుల ఆదరణ మరువలే నన్నారు శారద.

ప్రథమంలో 'కళాసాగర్' కార్యదర్శి శ్రీ ఎమ్. ఎ. సుభాన్ స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కుమారి మండపాక శారద, శ్రీ ఆనంద్ సంగీత కచేరీ జరిపారు.

'కళాసాగర్' అధ్యక్షులు డాక్టర్ సి. ముద్దుకృష్ణారెడ్డి వందన సమర్పణతో సభ దిగ్విజయంగా ముగిసింది. ★

నీకు టైమ్, డేట్, ప్లేస్ అన్నీ చెపుతాను."

"ఓ కే."

* * *

సాయంత్రం రాత్రిని పిలిచే వేళ.

చంద్రుడు ఇప్పుడే రాని తిథి.

సముద్రతీరం.

అక్కడికి వచ్చేవాళ్లు చాలా తక్కువ. వాళ్ళూ కార్లలో వచ్చి వెళ్లిపోతారు, వెలుతురుండగానే. ఈ రోజూ అందరూ వెళ్లిపోయారు.

రవి వాచీ చూశాడు. ఇంకా ఏడు కాలేదు.

రోడ్డు పక్కను చెట్ల కింద నిలబడ్డ రవి బీచ్ వేపు మరో మారు చూశాడు.

హఠాత్తుగా అతని హృదయం స్పందించడం మానేసింది.

ఎందుకంటే, లలిత వస్తూంది.

కాని, రావలసిన ఇద్దరూ రాలేదు.

ఆమె పది నిమిషాలు బిఫోర్ టైమ్.

అతని మెదడు పని చెయ్యలేదు.

మొదటినించీ తనకి భయంగానే ఉంది ఇలాగ జరుగుతుందని. లేకపోతే వాళ్లెవరో స్టంటు వాళ్లట. వాళ్లని నమ్ముకోవడం ఏమిటి?

ఆమె ఇరవై గజాల అవతల ఉంది.

అతనికి ఆ చెట్లలో దాగి ఉండి ఆమెకి కనిపించకుండా ఉండిపోవడమో, లేక బయటికి వచ్చి ఏదో చెయ్యడమో — ఏం చెయ్యాలో తెలియడం లేదు.

హఠాత్తుగా ఆమె రోడ్డు మధ్య ఆగిపోయింది.

ఆమెని ఇద్దరు మనుషులు అడ్డుకున్నారు.

ఒకడు ఆమె బాగ్ లాక్కుంటున్నాడు; మరొకడు—వాడు ఆమె మెడమీద చెయ్యి వేశాడు.

రవికి ప్రచండమైన కోపం వచ్చేసింది.

ఒక్కసారి గెంతి వాళ్లిద్దరి మీదా పడ్డాడు.

దెబ్బలు.

గుద్దులు.

రవి వేద[illegible]వన్నీ అతని మీదనే వర్షిస్తున్నాయి. వాళ్ల చేతిలో

లారీలు ఉన్నాయి — దొంగ వెధవలు. ఆయుధాలు ఏమీ లేవని వాగ్దానం చేశారట రంగాకి.

రెండు నిమిషాల్లో కావలసినన్ని దెబ్బలు తిన్నాడు రవి. ఎడమ చెయ్యీ, కాలూ విపరీతంగా నొప్పి. ముక్కు మండుతూంది. అందులో రక్తం తడిగా, వెచ్చగా చిట్లిన పెదాల మీదికి జారుతూంది.

వీళ్లు... మనిషికి వంద రూపాయలు తీసుకున్న వీళ్లు ...తనని దొంగ దెబ్బలు కాకుండా నిజం దెబ్బలు కొట్టేస్తున్నారు.

రవిని పక్కకి లాగేశారు. అతనికి తెలివి తప్పలేదు.

వాళ్లు మళ్లీ ఆమె మీదికి...

రవి లేవబోయాడు.

ఏ ఎముకకి ఆ ఎముక విరిగి, లోపలి నించి చర్మానికి గుచ్చుకొంటూన్నట్టు ఉంది. అతను కదలలేకపోయాడు.

కాని, లలిత —

ఆమె చేతిలో ఏదో ఉంది.

ఒకడు గాలిలోకి లేచి క్రిందని పడ్డాడు. రెండో వాడు కాళ్ల మోచిప్పలు చేతుల్లో దాచుకుని గిర్రున తిరుగుతున్నాడు. వాడి చేతుల్లో నించి లలిత బాగ్ క్రింద పడిపోయింది.

వాళ్లిద్దరూ డాన్స్ చేస్తూన్నట్టు తిరుగుతున్నారు.

మరో నిమిషంలో ఇద్దరూ కుంటు కుంటూ, చెట్ల మధ్యకి చీకటి తెరల లోకి పరుగెట్టి వెళ్లిపోయారు.

లలిత అతని దగ్గరికి వచ్చి, అతని నుదుటి మీద చెయ్యి వేసి, ''ఆర్ యూ హర్ట్?'' అంది, చాలా ఓదార్పుగా.

రవి తల ఊపే ప్రయత్నం చేశాడు.

అంతే.

అతను స్పృహ తప్పాడు.

• • •

తెలివి వచ్చేసరికి రవికి రంగా కనిపించాడు.

క్షణాలు అతని కేమీ తెలియలేదు. అంతా మత్తుగా ఉంది.

''పొరపాటై పోయింది, బ్రదర్. వాళ్లు మరో చోట కాపలా వేశారట.''


అర్థం కాలేదు రవికి.

''పాపం! రెండు రిబ్సూ, చెయ్యీ, కాలూ ఫ్రాక్చర్స్. ఒరే, రవీ! నన్ను క్షమించరా!'' అన్నాడు రంగా.

కొంచెం తెలివి వచ్చింది రవికి.

''అలాగే అనరా!'' అన్నాడు రంగా, ఆవేదనతో.

''అలాగే'' అన్నాడు రవి అస్పష్టంగా.



కళ సంస్కారం

చిత్రం — ఎల్. ప్రేమ్‌కుమార్ (ఖమ్మం)

అతను మళ్లీ నిద్రలాంటి మత్తులోకి జారిపోయాడు. రంగా వెళ్లిపోయాడు.

రవి హాస్పిటల్ వదిలి వెళ్లేందుకు మూడు నెలలు పట్టింది.

అతను తన ఇంటికి వచ్చిన మరునాడు బ్రిగేడియర్‌గారూ, లలితా వచ్చారు.

''నేనే రావలసింది!'' అన్నాడు రవి.

''నాన్సెన్స్! ఎలా అయితేనేం?'' అన్నారు బ్రిగేడియర్.

''ఎలా అయితేనేం! వాడు ప్రాణాలతో ఇంటికి వచ్చాడు'' అన్నాడు వాసుదేవ రావు, కొడుక్కి తగిలిన దెబ్బలు తలుచుకుని.

''పాపం! ఆ దొంగలు పారిపోయినా, నాకు ధైర్యం చెప్పారు. ఆ సమయానికి మీరు లేకపోతే ఏమైపోదును!'' అంది, ఎంతో సహజంగా, లలిత.

''అదేం కాదు. లలిత నా ప్రాణం రక్షించింది'' అన్నాడు రవి. రొమాన్స్ అతనిలోనించి మాయమైపోయింది, ఆ నాటి నుంచీ. ఆమెని చూస్తే మనసు గిజగిజలాడినా, ఇంక ప్రేమ సంగతి అతను ఎత్తదలుచుకోలేదు.

''అఫ్‌కోర్స్! ఆ చీకట్లో టాక్సీ మీద వెళ్లి అంబులెన్స్ తేవడం మరో ఆడపిల్లకి సాహసమే అయినా, లలితకి ఆ పాటి ధైర్యం ఉంది లెండి'' అన్నారు బ్రిగేడియర్.

''ఏమైనా మీ అమ్మాయి కదా?'' అన్నాడు వాసుదేవరావు.

''అఫ్‌కోర్స్! అయినా, ఇలాటి సమయాల్లో ఆమాత్రం ధైర్యం లేకపోతే ఎలా? మామూలుగా అయితే, లలిత పట్టి ఆడపిల్ల. పరిస్థితులు బట్టి మనుషులు మారతారు'' అని పైప్ వెలిగించారు బ్రిగేడియర్.

''అదేం కాదు, డాడీ! ఆయన వాళ్లిద్దరి మీదా విరుచుకు పడడం చూస్తే నాకూ ధైర్యం వచ్చింది... అంతే'' అంది లలిత. ఆమె జపాన్‌లో తాను అభ్యసించిన విద్యలని గురించి చెప్పదలుచుకోలేదు.

''అయినా, మూడు నెలలూ కంటికి రెప్పలాగ ఉండి, రాత్రీ పగలూ వాడిని కనిపెట్టుకున్నావు. నీ ఋణం ఎలా తీర్చుకోవాలో నమ్మా!''అన్నారు వాసుదేవ రావు గారు.

''మా ఋణం ఎలాగ తీరుతుంది! ఆయన అక్కడ లేకపోతే ...'' గగుర్పాటుతో కళ్లు మూసుకుంది లలిత.

''టీకి లేద్దామా?'' అన్నారు వాసుదేవ రావుగారు.

''ష్యూర్. కాని, ఈ ఋణాలూ, తీర్చడాలూ గురించి వింటూంటే నాకో ఐడియా వచ్చింది'' అన్నారు బ్రిగేడియర్.

''ఇప్పుడు కాదు, డాడీ!'' అంది లలిత, ఆయన కథ చెప్పేస్తారని.

''కథ కాదులే, డార్లింగ్! వాసుదేవ రావుగారూ! నా కో మంచి ఐడియా వచ్చిందండీ!'' అన్నారు.

చిరునవ్వుతో, ''నాకూ వచ్చిందండీ'' అన్నాడు వాసుదేవరావు.

''గుడ్! మరి ...''

''దానికేం? శుభస్య శీఘ్రం!''

ఇద్దరూ కరచాలనం చేశారు.

''ఏమిటి, డాడీ?'' అంది లలిత.

''కంప్లీట్ మెంటర్ నీకూ, ఒక్క పెళ్లి చేసేస్తే బాకీలు ఎక్కడివక్కడ తీరిపోతాయి. అన్నట్టు, నీ కిష్టమేనా?'' అన్నారు బ్రిగేడియర్ నవ్వుతూ.

''మీ మాట కాదనడం అలవాటు లేదు, నాన్నా!'' అంది లలిత. వెంటనే సిగ్గుపడిపోయింది

''ఏం రవీ?'' అన్నారు వాసుదేవరావూ, బ్రిగేడియరూ ఒక్కసారిగా.

రవి ఏదో చెప్పబోతూన్నా, అతని గొంతుక పెగల్లేదు. అతని మనస్సేమో చెప్పాలని ఉంది. లలిత అంటే తనకి చాలా గౌరవం అనీ, ఆమెకి తాను తగననీ,... అలాటివి.

కాని, అతను మాట్లాడలేకపోయాడు.

వాసుదేవరావు నవ్వుతూ—''ఈ రోజుల్లో ఆడపిల్లలే నయం లెండి!'' అన్నారు.

''అవునండీ! ఎక్కడో ఎక్సెప్షన్స్ ఉంటారు — మా లలితలాగ'' అన్నారు బ్రిగేడియర్.

టీ తాగి లలిత, బ్రిగేడియర్ ఇంటికి వెళ్లిపోయారు.

రవి తిన్నగా రంగా దగ్గరికి వెళ్లాడు, వేరే ఉపోద్ఘాతం లేకుండానే—''కొంప మునిగిందిరా! నువ్వూ నీ ప్లాన్లూ కలిసి నా కొంప ముంచారు!'' అంటూ తనికి వచ్చిన ప్రమాదాన్ని చెప్పాడు.

''అరె! కంగ్రాట్స్!'' అన్నాడు రంగా.

''నీ తలకాయ!'' అని చికాకుపడ్డాడు రవి.

''వండర్‌ఫుల్! చివరి కంతా నే నను కున్నట్టే జరిగిందన్నమాట—హాహాహా!'' అన్నాడు రంగా, ఆనందంగా.

''ఏమిటి?''

''చతుర్విధ ఉపాయాలు! పాకేజ్ డీల్! నా ప్లాన్ సక్సెస్! ఈ శుభ సమయంలో నీకు డ్రింక్ తెస్తాను.''

''వద్దురా, బాబూ! లలిత ఏంటీ డ్రింక్.''

''గాడ్!''

''నీ బుర్ర ఉపయోగించు.''

''దేనికి?''

''ఈ గండం గడవడానికి ...''

రంగా కొన్ని నిమిషాలు ఆలోచించి, ''బ్రదర్! సామ దాన భేద దండా లేవీ పనికొచ్చే పరిస్థితి కాదిది. అయిదో ఉపాయం ఒక్కటే శరణం'' అన్నాడు గంభీరంగా.

''ఏమిటది?'' అని అడిగాడు రవి ఆశగా.

''జాయిన్ ది ఎనిమీ'' అన్నాడు రంగా, అక్కడి నించి పారిపోతూ. ★